# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప గురువారం 23 నవంబరు 2023


## లేబాకలో పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబానికి

# ఆపన్నహస్తం అందించిన మేడా



రాజంపేట అర్బన్, నవంబరు 22 ప్రభాతవార్త

లేబాక గ్రామంలో ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన ఓ కుటుంబానికి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆపన్నహస్తం అందించారు. ఆ కుటుంబానికి తానే పెద్దదిక్కుగా మారి ఆర్థికంగా చేయూతనిచ్చేలా భరోసా ఇచ్చారు. లేబాకకు చెందిన వైసిపి సీనియర్ నేత లంకయ్యగారి గంగయ్య మరణించాడు. దీంతో కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మల్లికార్జునరెడ్డి ఎంఆర్కెఆర్ కన్‌స్ట్రక్షన్ తరపున ఆయన తండ్రి రామక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కుటుంబంలోని ఇద్దరి ఆడపిల్లలకు ఒక్కొక్కరి పేరుతో 2 లక్షల చొప్పున 4 లక్షలు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండు పత్రాలను బుధవారం కుటుంబానికి అందజేశారు. ఇంటి ఖర్చుల కోసం, పిల్లల కోసం ఒక లక్ష నగదును ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఎంపిపి మల్లికార్జునరెడ్డిలు అందజేశారు. పిల్లల చదువు బాధ్యతను తానే చూసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అన్నం నాగేంద్ర, గండికోట సుబ్బారెడ్డి, బిసి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భువనబోయిన లక్ష్మీనరసయ్య, లేబాక నేత నరసయ్య, కడవకూటి సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శరవణం బిగ్ బజార్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా



కడప వైద్యవిభాగం, నవంబరు 22, ప్రభాతవార్త: ఇంటికి సంబంధించిన అన్ని రకాల వస్తువులు నిత్యావసర సరుకులు వాటితో పాటు హోం నీడ్స్ మన్నిక ఉన్న క్వాలిటీతో శరవణం బిగ్ బజార్ నందు లభించునని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా అన్నారు. బుధవారం కడప నగరంలోని నాగరాజుపేటలో గల సన్‌రైజ్ ఆసుపత్రి ఎదురుగా శరవణం బిగ్ బజార్ షోరూంను ఆయన ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. బిగ్ బజారును కాలహస్తిలో మొట్టమొదట ప్రారంభించడం జరిగిందని ప్రస్తుతం కడపలో 10 బిగ్ బజార్ షోరూం ప్రారంభించడం జరిగిందని నాణ్యమైన వస్తువులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. 600 మందికి పైగా ఉపాధి కల్పిస్తూ మంచి జీతాలు ఇస్తున్నామని మనీ మేనేజింగ్ డైరెక్టర్ హమ్మద్ అన్నారు. మా బిగ్ బజార్ షోరూం సందర్శించి చిన్న పిల్లల నుంచి అందరికీ అన్ని రకాల నాణ్యతతో కూడిన వస్తువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్, హసన్, మిత్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వ స్థలంపై అధికారులకు ఎందుకంత ప్రేమ



**: ఇంతవరకు నోటీసులు ఇవ్వని వైనం**
**: కోట్ల రూపాయలకు విక్రయించినా పట్టించుకోని అధికారులు**
**: సర్వే నెంబర్ 954లో యదేచ్ఛగా ఆక్రమణలు**

బద్వేలు, నవంబర్22 ప్రభాతవార్త :

ప్రభుత్వ స్థలాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారు కబ్జాదారులపై ప్రేమ చూపుతుండడంతో నిర్మాణాలు జరిగినా పట్టించుకోవడం లేదు. గోపవరం మండలం, మడకలవారిపల్లె పంచాయతీ, మహమ్మద్ కాలనీలో సర్వే నెంబరు 954లో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేట్టి దర్జాగా కోట్ల రూపాయలకు విక్రయాలు జరిపినా ఇంతవరకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. పత్రికలలో వచ్చినప్పటకీ అధికారులకు కబ్జాదారులపై ప్రేమ ఉండడం వలన వెనక్కు తగ్గారని లేకపోతే ఇంతవరకు నోటీసులు కూడా ఎందుకు ఇవ్వలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు జరిగినా ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. కొంతమందిఈ ప్రభుత్వ స్థలంపై నిర్మాణాలు చేపట్టినా అధికారులకు ఎందుకంత ప్రేమ అని అవాక్కవుతున్నారు. ఆ స్థలంపై ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ వాటిలో నిర్మాణాలు చేపట్టన నేపథ్యంలో వేగంగా కూల్చివేసిన అధికారులు దానిపక్కనే ఉన్న మరో ప్రభుత్వస్థలంపై ఎందుకంత ప్రేమ చూపుతున్నారని అన్నారు. ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టి ఎవరినైనా కొత్త వ్యక్తులను ఆ నిర్మాణంలో ఏర్పాటు చేస్తే అధికారులు ఆ స్థలాల జోలికి వెళ్లరని సూచనప్రాయంగా చెబుతున్నారు. దీనిని బట్టి చూస్తే ప్రభుత్వ స్తలంలో ఎవరైనా నిర్మాణాలు చేపట్టి వెంటనే కొంతమంది ఆ రూములలో నివాసం ఉండేలా ఏర్పాటు చేసుకునే అవకాశాలు అదికారులు కల్పించుకునే విధంగా కనపడింది తప్ప ప్రబుత్వ స్థలంలో ఎవరు నిర్మించినా వెంటనే తొలగించాలనే నిర్ణయం తీసుకోకపోవడమే దయనీయమంటున్నారు. ఇక ప్రభుత్వ స్థలంలో నిర్మాణంచేపట్టి కోటి రూపాయలకు అమ్ముకున్నారంటే అధికారులు ఏం చేస్తున్నారని పట్టణ పెద్దలు చుట్టు పక్కల కాలనీవాసులు ప్రభుత్వ స్థలాలపై నిఘా ఉంచకపోగా నిర్మించిన వాటిని కూడా తొలగించని పరిస్థితులలో ఉన్నారంటే ఇంతకంటే దయనీయమైన పరిస్థితి మరొకటి లేదు. 954 సర్వేనెంబరులోని నేతాజీ స్కూల్ వద్ద 15 సెంట్ల ప్రబుత్వ స్థలాన్ని కోటి రూపాయలకు విక్రయాలు జరిపి దర్జాగా మమ్మల్ని ఎవరూ ఏమి చేయలేనే ధీమాతో కబ్జాదారులు ముందుకు వెలుతున్నారు. దీనిపై అధికరులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి

# రైతులకు న్యాయం చేస్తా

## జిల్లా కలెక్టర్ గిరీష పియస్



వీరబల్లి,నవంబర్22,ప్రభాత వార్త:

మండలంలోని దిగువరాచపల్లె పంచాయితీలో హైడ్రో పవర్ ప్రాజక్టును ప్రభుత్వం నిర్మించాలనే ఉద్దేశ్యంతో మంజూరు చేయడం జరిగింది. కానీ అక్కడ భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో బుధవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ల ఆదేశాల మేరకు

# మధ్యాహ్న భోజనంలో బల్లి



**ఆస్వస్థతకు గురైన చిన్నారులు**

**హుటాహుటిన జిల్లా ఆస్పత్రికి తరలింపు**

**ఎమ్మెల్యే, ఆర్డీవో పరామర్శ**



మదనపల్లెక్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త :

పాఠశాల విద్యార్థులకు తయారు చేసిన మధ్యాహ్న భోజనంలో బల్లి పడి విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. సుమారు 50 మంది విద్యార్థులు ఒకేసారి అస్వస్థతకు గురికావటంతో గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులను ప్రైవేటు వాహనాల్లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన మదనపల్లె రూరల్ మండలం టేకులపాళెం పాఠశాలలో బుధవారం జరిగింది. వివరాలిలా వున్నాయి. టేకులపాళెం ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం నిమిత్తం ఫ్రైడ్‌రైస్, ఎగ్‌కర్రీ తయారు చేశారు. భోజన విరామంలో పిల్లలకు భోజనం వడ్డిస్తుండగా సడన్‌గా బల్లి వున్నట్లు పిల్లలు గుర్తించి గట్టిగా కేకలు వేయటంతో మిగిలిన విద్యార్థులు తింటున్న అన్నంను కిందపడేశారు. కొందరూ పిల్లలు వాంతులు వస్తున్నట్లు చేప్పటంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు 50 మంది విద్యార్థులను ప్రైవేటు వాహనాల్లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చిన్నారులకు వైద్యచికిత్సలు చేశారు. ఎవరికి ఎటువంటి ప్రమాదంలేదని వైద్యులు సూచించారు. చిన్నారులను ఆస్పత్రికి తీసుకొచ్చిన వెంటనే చికిత్సలు చేయకుండా ఆలస్యం చేయటంపై తల్లిదండ్రులు కొంత సేపు వైద్యులతో వాగ్వివాదం చేశారు. భోజనంతో బల్లిపడిన విషయం తెలుసుకున్న ఎంఈఓ రాజగోపాల్ ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని ఆరా తీశారు. విద్యార్థులకు ఎవరరికి ఎటువంటి ప్రమాదం లేదని తెలియటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. చిన్నారులకు వైద్యం చేయించి ఇళ్లకు పంపించారు.

**చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఆర్డీవో....**

భోజనంలో బల్లి పడి చిన్నారులు ఆస్వస్థతకు గురి అయిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఆర్డీవో మురళీలు పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనంపై నిర్లక్ష్యం వద్దన్నారు. ఎవరైన తప్పుచేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావటానికి ఎవరైన కుట్ర చేసి వుంటే వారిపై కఠినచర్యలు తప్పవన్నారు.

**డిఈఓ ఆరా....**

పిల్లలు అస్వస్థతతకు గురైన సంఘటనపై డిఈఓ పురుషోత్తం ఆరా తీశారు. జరిగిన సంఘటనకు సంబంధించి వెంటనే నివేదిక ఇవ్వాలని ఎంఈఓలను ఆదేశించారు.

## సమాజ ఆర్థికాభివృద్ధికి

# బ్యాంకర్లు కావాలి

డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో

జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశాలు
2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 2023 సెప్టెంబర్ 30 నాటికి
రూ.14,924 కోట్ల లక్ష్యానికి గాను రూ.9,572.86 కోట్ల రుణాలు మంజూరు



కడప, నవంబర్ 23 : ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా సేవలందిస్తూ.. జిల్లా ఆర్థిక ప్రగతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (%ణజజ%), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (%ణూ=జ%) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.లిలి జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 2023 సెప్టెంబర్ 30వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.14,924 కోట్లకు గాను.. రూ.9,572.86 కోట్ల రుణాలు మంజూరు చేసి 64.14% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. లిలి పంట రుణాలకు సంబంధించి రూ.6,676 కోట్ల లక్ష్యానికి గాను.. రూ.3,824.16 కోట్ల రుణాలను అందజేసి 57.28% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు మొత్తం రూ. 2,889 కోట్ల రుణ లక్ష్యం కాగా రూ.2,037.07 కోట్ల రుణాలను మంజూరు చేసి 70.51% ఆర్థిక ప్రగతిని సాధించిందన్నారు. లిలి మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి రూ.9,565 కోట్ల లక్ష్యం కాగా రూ.4,056.84 కోట్ల రుణాలు అందజేసి 61.27% పురోగతి సాధించామన్నారు.

## జిల్లాలో మూడు అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్లు

కడప క్రైం, నవంబరు 22, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా 45 పోలీసు స్టేషన్లను అప్‌గ్రేడ్ పోలీసు స్టేషన్లుగా మారుస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో జిల్లాలోని ఖాజీపేట, చెన్నూరు, సి.కె.దిన్నె పోలీసు స్టేషన్లను అప్‌గ్రేడ్ పోలీసు స్టేషన్లుగా మార్చారు. ప్రస్తుతం జిల్లాలో కడప, పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరుతో ఐదు పోలీసు సబ్ డివిజన్లు ఉన్నాయి. ఆయా పోలీసు సబ్ డివిజన్ల పరిధిలో సర్కిళ్లు, అప్‌గ్రేడ్ పోలీసు స్టేషన్‌లు ఇప్పటికే ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతం ఐదు పోలీసు సబ్ డివిజన్లు, 11 సర్కిళ్లు, 17 అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్లు, 52 పోలీసు స్టేషన్లు ఉన్నాయి.

=============

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నదే స్విమ్స్ లక్ష్యం

## ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :

ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతోనే స్విమ్స్ పింక్‌బస్ వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం పట్టణ సమీపంలోని నక్కలదిన్నె సత్సంగ్ పౌండేషన్ వారి స్వాస్థ్య ఆసుపత్రి నందు పింక్‌బస్ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

# వాలంటీర్లే హీరోలు - ప్రజా ప్రతినిధులు జీరోలు..

**వాలంటీర్ గౌరవ వేతనం రూ.5వేలు- సర్పంచ్ గౌరవ వేతనం రూ.3వేలు**
**- వాలంటీర్లే హీరోలు - ప్రజా ప్రతినిధులు జీరోలు..**



రాయచోటి, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రజా ప్రతినిధుల నిధులు నిర్వీర్యం చేస్తూ అమరావతి సచివాలయం నుంచి వచ్చే ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు చేసేది గ్రామ వార్డు సచివాలయాల వాలంటీర్లు. గ్రామంలో ప్రజా ప్రతినిధులు ఎన్నికైన సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పీటీసీల పాత్ర నామమాత్రమే. ప్రజాభిమానంతో లక్షలాది రూపాయలు వెచ్చించి ఎన్నికైన తమ పరిస్థితి ఏమిటని గ్రామీణ ప్రజా ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు ప్రజలకు ఏమి చేయలేని తమను రాబోయే ఎన్నికల్లో ఎలా ఆదరిస్తారు. తమ రాజకీయ భవిష్యత్తు ఏమిటనేది వారి వేదన. ప్రజా సమస్ల నుంచి పాలనకు సంబంధించిన విషయాలు తెలుసుకోవాలంటే వాలంటీర్ సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం సంబంధించిన పలు సంక్షేమ పథకాలు తమ దృష్టికి రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాలంటీరు గౌరవ వేతనం రూ.5వేలు. సర్పంచుల గౌరవ వేతనం రూ.3వేలు ఉంది. ఇందులోనే తేడా కనబడుతోంది. ఇటీవల ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా వాటికి సంబంధించిన వివరాలు ఏమీ తమ దృష్టికి రాలేదని ఎవరిని అర్హులుగా ప్రకటిస్తున్నారు, ఎవరిని అనర్హులుగా చేస్తున్నారు. కనీసం సమాచారం కూడా తమకు తెలియని పరిస్థితి అని జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు. తమను నమ్మి ఆదరించి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు తామేమి సమాధానం చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో తమ కుర్చీ కోసం కొంత కాలం పోరాటం సాగిస్తున్నారు. అధికార వికేంద్రీకరణలో భాగంగా పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని పోరాటం నేటిది కాదు. గ్రామ స్థాయి అధికార వికేంద్రీకరణ అయితే ఈ ప్రభుత్వ హయాంలో జరిగింది కానీ పంచాయతీ స్థానంలో సచివాలయం ఏర్పాటు వల్ల పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం అయింది. పంచాయతీల్లో జరిగే గ్రామ సభలు లబ్ధిదారుల ఎంపిక గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు అన్నీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో తీర్మాణాలు జరిగేవి. వార్డు సభ్యులు సర్పంచుల సమావేశంలో తీర్మానం చేసి అమలు జరిపేవారు. అలలా చేయడం వల్ల గ్రామాల్లో వారికి తగిన ఆధరణ ప్రాధాన్యత దక్కేది. కానీ ప్రస్తుతం అందుకు విరుద్ధంగా జరుగుతోంది. సచివాలయం కీలక పాత్రగా మారింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయంలోని అధికారులు కార్యాచరణ మేరకు వాలంటీర్లు క్షేత్రస్థాయిలో అమలు జరుపుతుండడంతో వాలంటరీ లబ్ధిదారులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ఈ నేపథ్యంలో ప్రజా సేవ చేయాలనే ఆలోచన కలిగిన వారు రాజకీయంగా ఎదగాలని ఆసక్తి గల వారు గ్రామ స్థాయిలో పోటీ చేసి పదవుల్లోకి వచ్చిన వారికి ఈ సచివాలయ వాలంటరీ వ్యవస్థ నోట్లో పడ్డ ఎలక్కాయ లాగా మారింది. ఈ ప్రభావం రాబోయే శాసనసభ ఎన్నికల్లో కచ్చితంగా పడబోతోంది. ప్రభుత్వం అదికార వికేంద్రీకరణలో భాగంగా ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ నుంచి ఫలితాలను ఇస్తున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు ప్రాధాన్యత క్రమేపీ తగ్గిపోతోంది. ముఖ్యంగా గ్రామ వార్డు స్థాయిలో ప్రజా ప్రతినిధుల పాత్ర నామమాత్రంగా మారింది. రాజ్యాంగబద్దంగా ఏర్పడి వ్యవ్థను ప్రభుత్వం నీరుగారుస్తోందన్న ఆరోపణలు ప్రజా ప్రతినిధుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. గ్రామ పంచాయతీకి రావాల్సిన నిధులను సైతం పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలూ లేకపోలేదు.

## నాబార్డు నిధులతో సంతలో భవనాల నిర్మాణానికి భూమి పూజ



గుర్రంకొండ, నవంబర్ 22, ప్రభాతవార్త
నాబార్డు, గ్రామ పంచాయితీ నిధులతో సంతలో వ్యాపారులకు, ప్రజలకు అనుకూలంగా భవనంతోపాటు గదులు,టాయిలెట్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ జమీర్అలీఖాన్, ఎంపిటిసి ఖధీర్ అధ్వర్యంలో ఈ భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. త్వరలో పనులు మొదలుపెట్టి పూర్తి చేయిస్తామని పంచాయితీ అధికారులు తెలిపారు. సంతలో ప్లాట్‌ఫామ్‌లు, గదులు, షెడ్‌లు, ఆఫీస్‌రూమ్‌తోపాటు టాయిలెట్ లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్యుడియస్ ప్రెసిడెంట్ మరియు కార్యదర్శి కుళ్ళాయమ్మ, రవికుమార్,అరిఫుల్లా, నాయిని శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఒక న్యాయం
**-అధికార పార్టీ నాయకులు ఓ న్యాయమా,,?**



కేవి.పల్లె, నవంబరు 22 ప్రభాతవార్త:
మండల ంలోని మఠంపల్లె గ్రామం కలికిరి వాండ్లపల్లెలో దాదాపు 20 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని అటవీ సంపద మీద ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు జగనన్న ఇల్లు ఇస్తామని నమ్మించి మఠంపల్లె సర్వే నెంబరు 70-1లో స్థలం చూపించి గుడిసెలు వేసుకున్న తరువాత అధికారపార్టీ నాయకులు మెప్పుకోసం పోలీసుల చేత వారిని భయ భ్రాంతులకు గురి చేసి వారు వేసుకున్న గుడిసెలను బలవంతంగా పీకించిన తహశీల్దారు ఇప్పుడు మండలంలోని కేవి.పల్లె, గర్నిమిట్ట, మహల్‌రాజుపల్లె, గ్యారం పల్లె గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు, కుంటలు, చెరువులు, కొండలు, వంకలు సంబంధించిన భూములు అక్రమ దారులు కబ్జాలు చేసి అమ్ముకుంటున్న అడ్డుకోరు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్‌లు ప్రశ్నించారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో యానాది కుటుంబాలతో సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే ఆక్రమణదారులకు అండగా ఉండి వారిని ప్రోత్సహించే పరిస్థితి ఈరోజు నియోజకవర్గంలో ఉందని దీన్ని అదునుగా తీసుకుని ఆక్రమణదారులు బరితెగించి అధికారపార్టీ నేతల మద్దతుతో యదేచ్ఛగా వారి వ్యాపారాలు జరుపుకుంటున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, చెంగన్న, వెంకటయ్య, పావయ్య, భాస్కర్,కుమార్, వెంకటరమణ , సుశీల తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష రెఫరల్ కేసుల సేవలపై డాక్టర్ సందర్శన



పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్త:
స్థానిక ప్రభుత్వప్రాంతీయవైద్యశాలను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ డాక్టర్ లోకవర్దన్ వైద్యశాలను బుధవారం సందర్శించడం జరిగింది. తనిఖీలో భాగంగా గత నెలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్వహించిన వైద్యశిబిరాలలో రెఫరల్ చేసిన కేసులు పీలేరు ప్రభుత్వాసుపత్రికి 235 కాగా అందులో 155 కేసులను ఇక్కడ స్పెషలిస్టు వైద్యులు పరీక్షలు చేసి చికిత్స నిర్వహించారు. మిగిలిన వారిని కూడా ఈవారాంతానికి పూర్తిచేస్తామని అన్నారు. డాక్టర్ లోకవర్గన్ పీలేరు ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీపథకం పరిధిలో చికిత్స పొందుతున్నరోగులనుకలిసివారికి అందుతున్న సేవలపైవారినిఅడిగి తెలుసుకు న్నారు. అనంతరం వార్డులు, క్యాసువాలిటీ ఓటీ, పరిశుభ్రతలను సందర్శించడంజరిగిందిఆసుపత్రి నిర్వహణబాగుందనిసంతృప్తివ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలోవైద్యులు శ్రీనివాస నాయక్, మహమ్మద రఫీ, రవి, ఆరోగ్యమిత్రలు పాల్గొన్నారు.

### 10లీటర్ల నాటుసారా స్వాధీనం
**- ఇద్దరిపై కేసు నమోదు**

పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్త: స్థానిక ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్‌కు అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని బోయపల్లె గ్రామానికి చెందిన నెల్లపల్లె శివ వద్ద 5లీటర్లు నాటుసారా కలిగి ఉండగా అరెస్టుచేసి కేసునమోదుచేయడం జరిగింది. అనంతరం రేగళ్ల గ్రామంలో దాడులు చేయగా మక్కినేని రాధిక వద్ద 5లీటర్లు నాటుసారా కలిగి ఉండగా అరెస్టుచేసి ఇద్దరిని కోర్టులో హాజరుపరచడం జరిగిందన్నారు. ఈదాడులలో ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు న్యాయం చేస్తా
## జిల్లా కలెక్టర్ గిరీష పియస్



వీరబల్లి, నవంబర్22, ప్రభాత వార్త:
మండలంలోని దిగువరాచపల్లె పంచాయితీలో హైడ్రో పవర్ ప్రాజక్టును ప్రభుత్వం నిర్మించాలనే ఉద్దేశ్యంతో మంజూరు చేయడం జరిగింది. కానీ అక్కడ భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో బుధవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ గిరీష పియస్ అక్కడి రైతులకు భూమి ధర విషయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజక్టు కు అవసరమైన భూమి నష్టపోతున్న రైతులకు తగు న్యాయం చేస్తానని చెప్పారు. నిజమైన రైతులను గుర్తించి వారికి తగు రీతిలో నష్టపరిహారాన్ని చెల్లించడానికి కృషి చేస్తానన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారితో చర్చించి ప్రతి రైతు నష్టపోకుండా చూస్తానన్నారు. రైతల భూములకు ప్రభుత్వం నిర్ణయించిన రేటు మాత్రమే ఇస్తామని ఒకవేళ రైతుల నుండి ఏమైనా వినతులు వస్తే తప్పకుండా ప్రభుత్వానికి విన్నివించి తదుపరి కార్యక్రమములో భూమి ధర గురించి చెబుతామన్నారు. అందుకు స్థానిక రైతులు కొందరు తమ భూమిలో ప్రతి సంవత్సరం ఖర్చు చేసి మామిడి మెక్కలు నాటామని ప్రస్తుత భూమి రేటుతో పోలిస్తే ప్రభుత్వం ఇస్తున్న ధర చాలా తక్కువగా ఉందని తాము తమ కుటుంభం ఆ భూమి పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అలాంటి ఆధారిన్ని ప్రభుత్వం తీసుకుంటే మేము ఏమి చేసి బ్రతకాలి అన్నారు.ఈ కార్యక్రమమంలో ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాధరెడ్డి, జెడ్పీటీసీ శివరాం గౌడ్, వైసిపి నాయకుడు గాలివీటి వీరనాగిరెడ్డి,సర్పంచులునాగులమ్మ,సరస్వతమ్మ,సొసైటీఅధ్యక్షులుకల్లూరి. రామ్మోహన్‌రెడ్డిజాయింట్‌కలెక్టర్‌ఫర్మాన్,ఆర్డీఓరామక్రిష్ణారెడ్డి, రూరల్‌సిఐ తులసీరాం, స్థానిక వైసిపి నాయకులు మధుసూధన్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలి
### - ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్



కలికిరి, నవంబరు 22, ప్రభాతవార్త: కలికిరి మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలని కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధికారులను కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఎంపీడీవో గంగయ్య మాట్లాడుతూ మండలంలోని పంచాయతీలలో ప్రభుత్వం నుంచి మంజూరైన పనులు వేగవంతం చేయాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో సహకార బ్యాంక్ చైర్మన్ నల్లారి శ్రీకర్‌రెడ్డి, కలికిరి మండలం జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, ఈవోఆర్డీ పరశురాం, కలికిరి మండలం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వేమ నారాయణ, ఏపీవో సుజాత, మేడికుర్తి వైద్యాధికారిణి కావ్యగంధ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుంధతీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చక్రపాణి, హౌసింగ్ ఏఈ వెంకటేష్, పీఆర్ ఏఈ అబీద్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించండి

కేవి.పల్లె, నవంబరు 22 ప్రభాతవార్త:
రాష్ట్రంలో సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిరాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్నారని మరోమారు జగన్ ప్రభుత్వాన్ని ఆదరించాలని జడ్పీటీసీ గజ్జల శ్రుతిశీనురెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గర్నిమిట్టలో మానమ్మకం నువ్వేజగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ఉప సర్పంచి వేణుగోపాల్, సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, పీలేరు ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, నాయకులు రామకొండారెడ్డి, వెంకటసిద్దులు, లక్ష్మీరెడ్డి, ఆనందరెడ్డి, వైకాపా యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, పంచాయతీ కార్యదర్శి సిగ్బతుల్లా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## గంగమ్మ దేవాలయం గర్భగుడిలో అగ్నిప్రమాదం
**- అమ్మవారి విగ్రహం, హుండీ, చీరలు, పూజా సామగ్రి దగ్ధం**



రాయచోటి, నవంబరు 22, ప్రభాతవార్త: రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గం సమీపంలో వెలసిన శ్రీ గంగమ్మ దేవాలయం గర్భ గుడిలో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అమ్మవారి విగ్రహంతో పాటు చీరలు, పూజా సామగ్రి, హుండీ తదితర వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిప్రమాదం జరిగిన సంఘటనను అమ్మవారి దర్శనార్థం పూజకు వెళ్లిన అయ్యప్ప స్వాములు ధర్మకర్త రామమూర్తికి తెలిపారు. వారు జరిగిన సంఘటనను పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పీ మహబూబ్ బాషా, అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి ఆరా తీశారు. మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు కూడా గంగమ్మ ఆలయంలో జరిగిన ప్రమాదంను తెలుసుకొని ఆలయానికి చేరుకొని పరిశీలించారు. ధర్మకర్త పూజారి అయిన రామమూర్తి మాత్రం ఇది సాధారణ ప్రమాదం కాదని ఎవరో ఉద్దేశపూర్వకంగా అమ్మవారి గుడికి నిప్పు పెట్టి ఉంటారని ఆరోపించారు. ఆలయ ధర్మకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు

## సీనియర్ సిటిజన్స్‌కార్యవర్గ సమావేశం



మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :
రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ విశాఖపట్టణం అనకాపల్లెలో రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు నారాయణమూర్తి, రాష్ట్ర సెక్రటరీ జనరల్ రామచంద్రరావు, ట్రెజరర్ మదన్‌మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగింది. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గౌరీపతి నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు నారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ట్రిబునల్ కమిటీ ఏర్పాటుచేశారు. రాష్ట్ర అభివృద్ధి కమిటీ, జిల్లాస్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. సీనియర్ సిటిజన్స్ సమస్యలను రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## అనాథలు, వృద్దులకు ఆశ్రయం ఏర్పాటు చేయడం అభినందనీయం
### - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి, నవంబరు 22, ప్రభాతవార్త:
అనాథలు, వృద్దులకు ఆశ్రయం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని గొల్లపల్లెలో శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనాథ మరియు వృద్ధాశ్రమం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిఆ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలు, వృద్దులకు సేవ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, విశ్రాంత ఎంఈవో రెడ్డన్న, పిరమిడ్ సొసైటీసతీష్,జంగమయ్య, ఆంజనేయులు, జనార్ధన్‌రెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉరి వేసుకొని వృద్దుడు మృతి



రాయచోటి, నవంబరు 22, ప్రభాతవార్త: అనారోగ్యంతో వృద్దుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం రాయచోటి పట్టణంలోని సింగపూర్‌లైన్‌లోజరిగింది. అర్బన్‌పోలీసులకథనంమేరకువివరాలిలా ఉన్నాయిరాయచోటి పట్టణంలోని సింగపూర్ లైన్‌లో ఉన్న సొంత ఇంటిలో ఒంటరిగా నివాసం ఉంటున్న వృద్దుడు కృష్ణయ్య నాలుగు రోజుల క్రితం అనారోగ్య కారణంగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహం కుళ్లి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు మంగళవారం రాయచోటి అర్బన్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సీఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఇనయతుల్లా, పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ఇంటి తలుపులు పగలగొట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి వారి కుటఉంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కులమతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం



రామాపురం, నవంబరు 22, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని హరిరామాలయంలో గత 20 రోజుల నుంచి అయ్యప్ప దీక్షలు, పూజలు చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులకు బుధవారం నీలకంఠారావుపేటకు చెందిన సెల్‌పాయింట్ యజమాని ముస్లిం నాయకుడు ఎస్.జాఫర్ బేగ్, ఖతీపిబేగ్‌ల అన్నదాన కార్యక్రమాన్ని ఎనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు ఎంత పవిత్రంగా నిత్యం భక్తి భావాలతో ఉన్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం నాకెంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉండాలని ఆయన తెలిపారు. అయ్యస్వామి భక్తులకు 41 రోజుల పాటు అయ్యప్ప స్వామి కీర్తనలు చేస్తూ నరపతినిత్యం పూజలు చేస్తూ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రమణస్వామి, నరసింహులు, రామ్మోహన్‌రెడ్డి, అయ్యప్ప స్వాములు, మండల మైనార్టీ నాయకుడు మహబబ్ బాషా, శ్రీనివాస్ యాదవ్, మామిళ్ల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

### డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

కలికిరి, నవంబరు 22, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ కొత్తగజ్జలవాండ్లపల్లెలో జరిగిన డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం క్వాలిటీ కంట్రోల్ అధికారి విశ్వనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వేణుగోపాల్‌లు పరిశీలించారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా డ్రైనేజీ నిర్మాణ పనులకు గాను ప్రభుత్వం రూ.8లక్షలు మంజూరు చేసింది. దీంతో గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి కావడంతో అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

### అనధికార లేవుట్లలో ప్లాట్లు రిజిష్ట్రేషన్లు జరగవు
**ఈఓఆర్‌డి వెంకటసుబ్బయ్య**



మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :
మదనపల్లె రూరల్ మండలంలో అనధికార లేవుట్లలో ప్లాట్లు వేస్తున్న వారికి రిజిస్ట్రేషన్లు జరగవని ఈఓఆర్‌డి వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అనధికార లేవుట్లలో ప్లాట్లు వేస్తున్న వాటిని రిజిస్ట్రేషన్ జరపవద్దని సబ్‌రిజిస్ట్రార్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. బసినికొండ గ్రామం సర్వేనెంబర్ 767/1, 767/2, 767/2సి, 768/1, 768/2, 768/2ఏలో మొత్తం 3.58ఎకరాలు కొందరు రియల్టర్లు అక్రమ లేవుట్ల వేశారని ఈ లేవట్లకు గ్రామ పంచాయితీ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదన్నారు. ఇప్పటికే ఇద్దరికి ఇద్దరు రియల్టర్లకు నోటీసులు జారీ చేశామన్నారు. ప్రజలు కూడా అనుమతులు లేని లేవట్లలో పాట్లుకొని నష్టపోరాదని తెలిపారు. అనధికార లేవుట్లలో హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

**ఉద్యోగుల సమస్యలపై**
## ఆందోళనకు సిద్దంకండి

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :
గ్రామ, వార్డు, సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ పిలుపుమేరకు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన ఆందోళనకు సిద్దం కావాలని జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ, అధ్యక్షులు రెడ్డిరాజులు పిలుపునిచ్చారు. ఒక ఎనర్జీ అసిస్టెంట్లను విస్మరించి వారిని గాలికి వదిలివేశారన్నారు. వీరి సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు తలపెట్టనున్నట్లు తెలిపారు.

### అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలి
**మండల వైసిపి నాయకులు**

రామసముద్రం, నవంబర్ 22 ప్రభాతవార్త :
రామసముద్రం మండలం చొక్కాండ్లపల్లె సచివాలయంలో వైనాట్ 175 కార్యక్రమంలో పంచాయితీ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్, సర్పంచ్ రుక్మిణమ్మ, ఎంపిటిసి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాట్లాడుతూ మీ ఇంటికి సంక్షేమ పథకాలు అంది ఉంటే జగనన్నను మీ ఆశీస్సులు జగనన్నకు కావాలన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపిపి కుసుమ కుమారి, రమణారెడ్డి, క్రిష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రెడ్డిశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
**- మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి**

రామాపురం, నవంబరు 22, ప్రభాతవార్త:
రామాపురం ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీలోని గ్రామ సచివాలయం వద్ద బుధవారం మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఆధారంగా జగనన్న పాలనలో అందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చెందుతున్నారన్నారు. సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా జరిగిన సంక్షేమ పథకాలను తెలిపే ప్రగతి బోర్డును వారు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారంతో రాయచోటి గతంతో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి సాధించిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఉషారాణి, సొసైటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, బాబురెడ్డి, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై రాజకీయ నాయకులు సహకరించాలి
### ఆర్డీఓ ఎంఎస్.మురళి



మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :
ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. బుధవారం సాయంత్రం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ల జాబితాకు సంబంధించి అన్ని రాజకీయపార్టీ నాయకులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఓటర్ల జాబితా, దొంగ ఓట్లు తొలగింపు, పోలింగ్ బూతులు ఏర్పాటుపై రాజకీయ నాయకులు అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ పట్టణ కన్వీనర్, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, బీజెపి పట్టణ అధ్యక్షులు భగవాన్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు క్రిష్ణమూర్తి, తహశీల్దార్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములకు అన్నదానం



పులివెందుల, నవంబర్ 22, ప్రభాతవార్త :
పులివెందులపట్టణంలోనిశ్రీమిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం వైఎస్ఆర్‌సీపీ నాయకులు కడియాల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో సుమారు 600మంది అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జ వైఎస్ మనోహర్‌రెడ్డి,లింగాల మండల ఇన్‌ఛార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఏటా ఇలా అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని లక్ష్మినారాయణ తెలిపారు.

## ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డికి ఘన సన్మానం



పులివెందుల, నవంబర్ 22, ప్రభాతవార్త : పులివెందుల ప్రాంత అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించిన ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఆయన విశిష్ట సేవలను గుర్తించి ప్రభుత్వం ఇటీవల ఈయనకు ఐఏఎస్ స్థాయి పోదన్నతి కల్పించింది. ఈ నేపథ్యంలో ఓఎస్డీ కార్యాలయంలో బుధవారం స్నేహిత అమృతహస్తం సేవా సంస్థ అధ్యక్షుడు రాజు, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సంయుక్త ఆధ్వర్యంలో అనీల్‌కుమార్‌రెడ్డిని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉచిత ఉపాధ్యాయ బృందం సభ్యులు క్రిష్ణారెడ్డి, మహేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, రామక్రిష్ణయ్య,సేవాసమితిపట్టణఅధ్యక్షుడు టెక్నీషియన్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్మాణ పనుల పరిశీలన



పులివెందుల, నవంబర్ 22, ప్రభాతవార్త : పులివెందులలోని మెడికల్ కళాశాల నిర్మాణాలను పరిశీలించి కడప జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డిలు బుధవారం పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి వచ్చే నెలలో సీఎం ప్రారంభించేలా సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టు పనులను దక్కించుకున్న డీఈసీ సంస్థ ప్రతినిధులకు కలెక్టరు విజయ్‌రామరాజు సూచించారు. వీరి వెంట మెడికల్ అధికారులు, ఆర్డీవో వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెండ్ డేవిడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి స్వాగతం పలికిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి



పులివెందుల రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త : పుట్టపర్తికి విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. కరువుతో అల్లాడుతున్న రాయలసీమ రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్రపతికి విన్నవించారు. కరువు రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రం జోక్యం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ హయాంలోనే పులివెందుల అభివృద్ధి

వేంపల్లె, నవంబర్ 22, ప్రభాతవార్త :



కాంగ్రెస్ హయాంలోనే పులివెందుల అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటి సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికలకు పార్టీని సంస్థాగతంగా పటిష్ట పరిచే లక్ష్యంతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ పులివెందులలో 90శాతం అభివృద్ధి పనులు కాంగ్రెస్ పాలనలోనే జరిగాయన్నారు. సొమ్ము ఒకడిది.. సోకు మరొకడిది అన్నట్లు వైకాపా, టీడీపీల వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. ఈ క్యాక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అమహ్మద్, పులివెందుల ఇన్‌ఛార్జి శ్రీనివాసులురెడ్డి, ఏఐసీసీ సభ్యుడు ధ్రువకుమార్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, రామక్రిష్ణ, రామాంజనేయులురెడ్డి, రమేష్, తిరుపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, మహేంద్ర, శ్రీకాంత్, మధుసూధన్‌రెడ్డి, అరీఫుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం



వేంపల్లె, నవంబర్ 22, ప్రభాతవార్త :
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం..అభివృద్ధి సాధ్యమని, ప్రస్తుతం అందుతున్న సుపరిపాలనే అందుకు నిదర్శనమని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి,ఎంపీపీలక్ష్మిగాయత్రిలు అన్నారు. బుధవారం వేంపల్లె మండల పరిధిలోని బక్కన్నగారిపల్లెలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ హజ్ కమిటి డైరెక్టరు మునీర్, సర్పంచులు పద్మనాభరెడ్డి, మల్లయ్య, మాజీ సర్పంచి నాగసుబ్బయ్య, సచివాలయ కన్వీనరు శ్రీనునాయక్, ఉద్యోగులు, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉచిత యునాని వైద్య శిబిరానికి అపూర్వ స్పందన



వేంపల్లె, నవంబర్ 22, ప్రభాతవార్త :
వేంపల్లెలోని జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాలలో నిర్వహించిన ఉచిత యునాని వైద్యశిబిరానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించినట్లు యునాని మెడికల్ అధికారి ఎస్ఎం ముక్తార్‌అహ్మద్‌తెలిపారు. ఈకార్యక్రమంలోడాక్టర్ వైద్యనాథ్, ఇసాక్‌అలీ, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అరుణాచలంకు ప్రత్యేక బస్సు

జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త: ప్రయాణికుల సౌకర్యార్థం జమ్మలమడుగు డిపో నుంచి అరుణాచలం(తిరువన్నామలై) వెళ్లేందుకు ఈనెల 26వ తేదీ ఉదయం 5.30 గంటలకు జమ్మలమడుగు నుంచి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ చూపించుకొని 26 రాత్రి 8 గంటలకు అరుణాచలం చేరుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 27వ తేదీ ఉదయం 7 గంటలకు అరుణాచలం నుంచి బయలుదేరి రాత్రి 6 గంటలకు జమ్మలమడుగు చేరుతుందన్నారు. టికెట్ ధర జమ్మలమడుగు నుంచి రూ.1438, ప్రొద్దుటూరు నుంచి రూ.1342, మైదుకూరు నుంచి రూ.1280 అన్నారు. సర్వీసు నంబరు 98765 అని సూచించారు.

## ఉజ్వల యోజన పథకాన్ని అమలు చేయాలి



జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త: నిరుపేద మహిళలకు ఉచితంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని జమ్మలమడుగు పట్టణంలోని శ్రీలక్ష్మీ ఏజెన్సీ వారి భారత్ గ్యాస్ మేనేజర్‌కు బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్క మహిళా కట్టెల పొయ్యితో ఇబ్బందులు పడొద్దని ప్రధాని నరేంద్ర మోదీ మొదటి విడతలో దాదాపు 10.50 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారని రెండో విడతలో 70లక్షలు, మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓరుగంటి పెద్దులయ్య, సుధాకర్, ఎంఎస్‌పీ నాయకులు సుబ్బగాళ్ల నరసింహులు, మహిళలు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న స్మశాన వాటిక ప్రహరీగోడ నిర్మాణంకు నిధులు మంజూరుకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం



రాయచోటి రూరల్, నవంబరు 22, ప్రభాతవార్త: రాయచోటి పట్టణం మహబూబ్ కాలనీలో ఉన్న స్మశాన వాటిక ప్రహరీగోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలంటూ అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షులు బేపారి మహ్మద్‌ఖాన్ అధ్యక్షతన ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిని వారి కార్యాలయంలో గౌరవప్రదంగా కలిసి వారికి వినతిపత్రం అందజేశారు. జీనత్ మస్జీద్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా మహబూబ్ కాలనీ ప్రాంతంలో నివాసం ఉంటున్న ముస్లిందరికీ ఒకే ఒక స్మశాన వాటిక ఉందని గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా స్మశాన వాటిక ప్రహరీ గోడ కూలిపోవడంతో ఆ స్మశాన వాటికలోకి కుక్కలు, మూగ జీవాలు వెళ్లడంతో అపవిత్రం అవుతోందన్నారు. మా విన్నపాన్ని ఆలకించి ఆ స్మశాన వాటిక ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.

## ఘనంగా శ్రీరాముల అక్షింతల ఊరేగింపు



దువ్వూరు, నవంబరు 22, ప్రభాతవార్త: అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణ దశలో ఉన్నందున అందుకు సంబంధించిన శ్రీరాముల పాదపూజ అక్షింతలను మండల పరిధిలోని దువ్వూరులో వైభవంగా ఊరేగించారు. అక్షింతలు ప్రొద్దుటూరు విశ్వహిందూ పరిషత్ కార్యాలయాని కి రాగా వాటిని దువ్వూరుకు కూడా అందజేశారు.

## సంక్షేమ పథకాలే జగన్‌కు శ్రీరామరక్ష



దువ్వూరు, నవంబరు 22, ప్రభాతవార్త: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే జగన్‌కు శ్రీరామరక్ష అని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని జిల్లెళ్ల గ్రామ పంచాయతీలో ఏపీకి మళ్లీ జగనే కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జగన్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని వాటి ద్వారా ప్రతి పేద వాడికి లబ్ధి జరిగిందన్నారు. జిల్లెల్లలో సుమారు రూ.15కోట్ల మేరకు నాలుగున్నర సంవత్సర కాలంలో అందజేయడం జరిగిందన్నారు. ఒరైతులకు పంటల బీమా వచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజజీ సర్పంచ్‌లు లక్ష్మిరెడ్డి, మండల వైకాపా నాయకులు సి.బాషా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దువ్వూరు, నవంబరు 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారి టంగుటూరి మిట్ట వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామానికి చెందిన రజిని, సుబ్బరాయుడులు మోటారు సైకిల్‌పై పొలం పనులకు వెళ్తుండగా జాతీయ రహదారిపై అతి వేగంగా మైదుకూరు నుంచి కర్నూలు వెళ్లే కారు ఢీకొంది. దదీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే ప్రొద్దుటూరుప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతి రుయాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో 70 మందికి హాకీ షూస్ పంపిణీ



రాయచోటి రూరల్, నవంబరు 22, ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో మదనపల్లె రోడ్డు మార్గాన ఉండే రాజు హైస్కూలు నందు 70 మంది హాకీ ఆటగాళ్లకు హాకీ షూ ఇవ్వడం జరిగిందని అలాగే నా వంతు ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు పిల్లలకు బూట్లు పంపిణీ చేయడం జరిగిందని దాత అధ్యక్షులు లయన్ కె.ఎనిర్మల్‌కుమార్ తెలిపారు. అనంతరం దిశా సీఐ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాయచోటిలో హాకీ టోర్నమెంట్ జరుగుతున్న సందర్భంగా క్రీడాకారులకు షూ పంపిణీ చేయడం శుభ పరిణామమని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పీఎస్ హరినాథ్‌రెడ్డి, లయన్ వి.నారాయణరెడ్డి, జిల్లా హాకీ సెక్రటరీ నాగేశ్వరరావు, కోచ్ నారాయణ, అజిత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం కార్యక్రమం

### - ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



ఓబులవారిపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ, జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, ఆర్డీవో రామకృష్ణారెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు పి.లక్ష్మి నరసయ్య, సర్పంచ్ నూకా జైపాల్‌రెడ్డి, ఓపీ, ఎంపీపీలు గౌరీశంకర్ రాజు, సుమిత్ర, ఎంపీటీసీలు, సర్పంచులు వినాయకులు, నూకా శివారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పునాటి రామసుబ్బారెడ్డి, అధికారులు తహసీల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో విజయారావు, ల్యాండ్ పరిశీలన డీటీ రామ్మోహన్, ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలు హరి, శ్రీనివాస్, ఏవో మల్లిక, ట్రాన్స్‌కో ఏఈ కిరణ్‌కుమార్, విద్యాశాఖాధికారులు, పంచాయతీ అధికారులు, వైసీపీ కార్యకర్తలు, ఏపీఎం ఆర్ముగం, డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓబులవారిపల్లె మండల ప్రజల చిరకాల కల నెరవేరింది

### - ఎమ్మెల్యే కొరముట్ల



ఓబులవారిపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండల ప్రజల చిరకాల కల నెరవేరిందని ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు రైల్వే గేటు వేస్తే గంటల తరబడి ఎదురుచూడాల్సిన వాహనదారులకు ఇది ఒక శుభవార్త అని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ పిచ్చిరెడ్డి, వైసీపీ నాయకులు సర్పంచ్ నూకా జయపాల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శివారెడ్డి, రామసుబ్బారెడ్డి, టంగుటూరి శివారెడ్డి, సుధాకర్‌రాజు, సుంకేసుల రఫీ, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, గురుప్రసాద్, బాలిరెడ్డి, బాబుల్‌రెడ్డి, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌బీకే ఆకస్మిక తనిఖీ..



ఓబులవారిపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలంలోని చిన్నఓరంపాడు ఆర్‌బీకేని జిల్లా వ్యవసాయాధికారి బి.చంద్రా నాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు. సిబ్బందికి సమయ పాలన పాటించాలని విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మల్లిక, ఆర్‌బీకే ఇన్‌ఛార్జి నందిని, అనసూయమ్మ, మధు, వేణు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ బాధితురాలికి 20 వేలు వితరణ



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 22 ప్రభాతవార్త రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం మంగంపేటకు చెందిన గ్రేసెమ్మ అనే మహిళ గత రెండు సంవత్సరాలుగా డయాలసిస్‌తో ఇబ్బంది పడుతున్న సందర్భంలో సమాచారం తెలుసుకున్న ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి 20 వేల రూపాయలను ఆరోగ్య చికిత్స నిమిత్తం ఆయన అనుచరులు రమణారెడ్డి, సర్పంచ్ గోపిలు అందజేశారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులు కావాలని వారు ఆకాంక్షించారు. ఈ నగదును గ్రేసెమ్మ కుమారుడు లాజర్‌కు అందజేశారు. ఎట్టకేలకు ఉపమండలాధ్యక్షుడు అనారోగ్య పీడితురాలిపై మానవత్వంతో 20 వేల విరాళాన్ని అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాగేంద్ర, వేణుమాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అన్ని బూత్ కేంద్రాలను పరిశీలించనున్న సెక్టోరియల్ బృందం

### తహశిల్దారు రామ్మోహన్



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 22 ప్రభాతవార్త రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో గురువారం నుండి సెక్టోరియల్ బృందం పరిశీలన నిర్వహిస్తుందని రైల్వేకోడూరు తహశిల్దారు రామ్మోహన్ తెలిపారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సెక్టోరియల్ బృందంతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ బృందం బూత్ కేంద్రాల్లో ఉన్న పరిస్థితులను వాటిపై ఉన్న అవగాహనను సంబంధిత పూర్తి వివరాలను సేకరిస్తారని తహశిల్దారు పేర్కొన్నారు. దాదాపు 80 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తహశిల్దారు రామ్మోహన్ పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిటి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేంకటేశ్వర దేవాలయం వద్ద అన్నదానం

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 22 ప్రభాతవార్త రైల్వేకోడూరు పట్టణంలోని టోల్‌గేటు సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త బండాత్మకూరు సుదర్శన్‌శర్మ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న భక్తాదులు విరివిగా పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలకు కంకనబద్దులు కావాలని సుదర్శన్‌శర్మ పేర్కొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్ ఒక్క చంద్రబాబుతోనే : బాను

వీరబల్లి,నవంబర్21, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బుధవారం భవిష్యత్‌కు గ్యారంటీ ఇది బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని తెలుగు దేశం నాయకులు నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమము నిర్వహించడం జరిగిందది. మండల కేంద్రంలోని ఇంటింటికి తిరిగి భవిష్యత్‌కు గ్యారంటీ బాబుతోనే అని తెలిపారు. అనంతరం బానుగోపాల్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అర్హత గల ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా పథకాలు అమలు జేయడం జరుగుతుందని తెలిపారు ప్రస్తుత ముఖ్యమంత్రి కేవలం బటన్ నొక్కడం తప్ప మరేమీ చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల ఉపాధ్యక్షులు దుర్గం ఆంజనేయులు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్, గంగయ్య, ప్రబాకర్ నాయుడు, గ్రామ నాయకుడు ఆంజనేయులు రెడ్డి, నాగప్ప నాయుడు, రామక్రిష్ణమ రాజు, సుబ్బయ్య, శివ, వెంకటేష్, పవన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ గుడి పనులు పరిశీలించిన వావిళ్ళ ప్రభు

పోరుమామిళ్ల , నవంబర్22 ప్రభాతవార్త :

పోరుమామిళ్ల రాయల చెరువుపై వెలసిన కాలభైరవ స్వామి గుడి పున: నిర్మాణ పనులను పోరుమామిళ్ల సర్కిల్ కాపునేత ప్రభంజన్‌కుమార్ వావిళ్ల (ప్రభు) పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆయనతో పాటు రాయల సేవాసమితి సభ్యులు రుద్రవరం వెంకటేశ్వర్లు, పల్లం పెద్ద పిచ్చయ్య, కలసపాడు మాజీ ఎంపీపీ వావిళ్ల గుర్రయ్య , బొల్లు రామమోహన్, గాజుల వెంకటసుబ్బయ్య, భైరవ ప్రసాద్, శేఖర్, బాల చంద్ర, చెన్నక్రిష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సుఖ సంతోషాల కోసం గణపతి హోమం ప్రారంభం

పోరుమామిళ్ల , నవంబర్22 ప్రభాతవార్త : బక్తుల సుఖ సంతోషాల కోసం గణపతి హోమం ప్రారంభించామని రంగసము ద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగసముద్రం పంచాయతీ రెడ్డి నగర్‌లో నూతనంఆ ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయక స్వామి , శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో భక్తిశ్రద్దలతో గణపతిహోమం ప్రారంభమయ్యాయి. ఈ హోమ కార్యక్రమంలో దియ్యాల శ్రీనివాసులు, కాకర్ల బాలుడు, పుల్లారెడ్డి దంపతులు , చిత్తా గిరిప్రణీత్ రెడ్డి, బయన నాగేంద్రరెడ్డి, పెద్దిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మాన్‌నగర్‌లో పేదలందరికి జగన్ సంక్షేమ ఫలాలు



రాజంపేట అర్బన్, నవంబరు 22 ప్రభాతవార్త రాజంపేట పట్టణంలోని ఉస్మాన్‌నగర్ సచివాలయం పరిధిలోని మైనార్టీ వర్గాల ప్రజలతో పాటు అన్నివర్గాల వారికి జగన్ హయాంలో సంక్షేమ ఫలాలు అందాయని జెసిఎస్ కన్వీనర్ కెవి రమణ పేర్కొన్నారు. బుధవారం ఉస్మాన్‌నగర్ సచివాలయంలో వై నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధిని డిస్‌ప్లే బోర్డులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ప్రతినిధి మునాఫ్, ఇజాజ్, ముజఫర్‌అహ్మద్, సద్దాం, రెడ్డయ్య, ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారు పర్యవేక్షణ లేకే టేకులపాలెం పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌నాయుడు



రాజంపేట అర్బన్, నవంబరు 22 ప్రభాతవార్త మదనపల్లె నియోజకవర్గంలోని టేకులపాళెం పాఠశాలలో 51 మంది బల్లి పడ్డ ఆహారం తిని అస వ్యస్థతకు గురి కావడానికి కారణం అధికారుల నిర్లక్ష్యమేనని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆర్‌ఎస్‌వైఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

రాజంపేట అర్బన్, నవంబరు 22 ప్రభాతవార్త రాయలసీమ యువజన సంఘం రాజంపేట పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌వైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఒరుగంటి నాగేంద్ర మాట్లాడుతూ రాయలసీమలోఉన్ననిరుద్యోగ సమస్యను రూపుమాపాలని అన్నారు. కరవు కాటకాలతో రాయలసీమలో సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌వైఎఫ్ అన్నమయ్య జిల్లా నాయకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## చౌకబారు ఆరోపణలు మానుకోండి

తుట్టె రాము యాదవ్ మరియు తెలుగు యువతజిల్లా అధికార ప్రతినిధి నేటపల్లి శివరాం లకు నేను ఘంటాపథంగా చెప్పేది ఒకటే ముమ్మాటికీ మేము చేసింది సామాజిక సాధికార యాత్రనే మీ మాదిరి మీ నాయకుల మాదిరి వివక్షతో ఒంటెద్దు పోకడలని అనుసరిస్తూ పైకి సామాజిక న్యాయ జపం చేయటం మాకు తెలీదు. 2019 ఎన్నికల ముందే మా నాయకుడు చెప్పాడు కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం పార్టీలని అసలే చూడం సంక్షేమం అనేది అందరికి అందాలి సంక్షేమ ఫలాలు ప్రతిగడపకీ చేరాలి అనేది మా విధి విధానం. అదే పద్ధతిలో మా ప్రజారంజక పరిపాలన సాగుతోంది ఇది నేను చెప్పే మాటకాదు ఈనాడు ఆంధ్ర ప్రజలందరి నోటా వినిపిస్తోన్న మాట . ఇందుకు తార్కాణం కులాలకు పార్టీలకి అతీతంగా మీరు అందుకుంటున్న సంక్షేమ ఫలాలు. ప్రతిపక్ష పార్టీలో ఉన్నాము అధికార పార్టీ ని విమర్శించాలని ఇలా పసలేని ఆరోపణలు విమర్శలు చేస్తే ప్రజల్లో ఇప్పటికే చులకన అయిపోయిన మీ పార్టీ మరింత చులకన అయిపోతోంది అనీ గుర్తుపెట్టుకోండి.మీ పరిపాలనలో జన్మభూమి కమీటీలకి పెత్తనం ఇచ్చి కేవలం మీ పార్టీ వారికే లబ్ధి చేకూర్చిన ఘటనలు ప్రజలు ఇంకా మరచిపోలేదు . పబ్లిసిటీ కోసం ఇలా చవకబారు ప్రకటనలుఇవ్వడంమానుకోవాలనిదమ్ముంటే దీనిపైన చర్చకు రావాలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## భగవాన్ శ్రీశ్రీ సత్యసాయిబాబా సేవలు ప్రశంసనీయం



కడప వైద్యవిభాగం, నవంబరు 22, ప్రభాతవార్త: భగవాన్ శ్రీశ్రీ సత్యసాయిబాబా తన ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాదానం చేశారని జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ జి.లక్ష్మిరెడ్డి అన్నారు. సత్యసాయిబాబా వారి 98వ జన్మదిన ఉత్సవాల సందర్భంగా బుధవారం నా స్టేట్ బ్యాంక్‌నందు ఉన్న శ్రీ సత్యసాయిబాబా ఆలయాన్ని సందర్శించిన వారి చిత్రపటానికి పూలమాల వేశారు. రాబోవు రోజుల్లో కూడా మరి పేద విద్యార్థులకు ఇలాగే విద్యాదానం చేయాలని ట్రస్ట్ నిర్వహణకు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### - తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి

కడప వైద్యవిభాగం, నవంబరు 22, ప్రభాతవార్త: వైసీపీ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డిలు అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలోనే మహిళలకు న్యాయం జరిగిందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం కట్టించిన టిడ్కో ఇళ్లకు వైసీపీ రంగులు వేశారే తప్ప తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ స్థానికులు రామకృష్ణ, శ్రీను, సుబ్బయ్య, భాస్కర్, వికాస్ హరి, జిలానీబాషా, శివారెడ్డి, సుబ్బరాయుడు, పవిత్ర, వరప్రసాద్, సురేష్, రవికృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, రెడ్డయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్ హౌస్ అభివృద్ధి పనులు మాటలకే పరిమితమా..

### - ప్రశ్నించిన ముస్లిం ఐక్యవేదిక



కడప వైద్యవిభాగం, నవంబరు 22, ప్రభాతవార్త: ముస్లింలకు ఎన్నో చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం హజ్‌హౌస్ అభివృద్ధి పనులు చేస్తామని చెప్పి రెండు నెలలు అవుతున్నా ఇంకా పనులు ప్రారంభించలేదని మాటలకే పరిమితం చేస్తారా? లేక పనులు ముందుకు సాగేలా కృషి చేస్తారా అని ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.హజ్ హౌస్ అభివృద్ధి కలగానే మిగిలిపోవ ప్రమాదం ఉందన్నారు.

## సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి



జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరో మారు సీఎం కావాల్సిన అవసరం ఉందని జమ్మలమడుగు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని నీళ్ల ట్యాంక్ వద్ద ఉన్న 13, 14 వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, 11వ వార్డు కౌన్సిలర్ పొచ్చిరెడ్డి, వైస్ ఛైర్మన్ సింగరయ్య, బీసీ నాయకులు బడిగించల చంద్రమౌళి, వేణుయాదవ్, శంకర్, యూత్ నాకులు ఆకుల బాబా, సింగం శివారెడ్డి,సచివాలయం కోకన్వీనర్ సంగీత, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు గౌతమ్ స్కూల్ విద్యార్థి ఎంపిక



గాలివీడు, నవంబర్ 22(ప్రభాతవార్త): మండల కేంద్రంలోని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి అభిషేక్(9వ తరగతి) జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం శింటో ఇమ్మానెయుల్, సైజుథామస్‌లు తెలిపారు. ఈ నెల 21వ తేదీన కర్నూలులో జరిగిన అండర్-17 విభాగంలో రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికయ్యారని వారు తెలిపారు. విద్యార్థి అభిషేక్ మహారాష్ట్రలోనూ పూనేలో జరిగే జాతీయ స్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో ఎమ్మెల్యే రాచమల్లు హామీ ఇవ్వాలి

### మాజీ జడ్పిటిసి తోట మహేశ్వర్ రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త:

కరువు నేపథ్యంలో రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో ఎమ్మెల్యే రాచమల్లు హామీ ఇవ్వాలని రాజుపాలెం మండలం మాజీ జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నెహ్రు రోడ్డులోని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కార్యాలయంనందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంటనే ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, గత 90 ఏళ్లలో ఎన్నడులేని విధంగా నేడు కరువు ఏర్పడిందని వివరించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన నీరు-చెట్టు పనుల బిల్లును ఇప్పటికి వైసిపి ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ప్రధాన కాలువలలో పూడికలు తీశారుప్రభుత్వం పెట్టిన ఒక రూపాయి ఇన్సూరెన్స్ వలన లాభంకంటే నష్టం ఎక్కువ ఉందని వాపోయారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు రాజుపాలెం మండలాల రైతులు మాజీ సర్పంచ్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, వెలవలి మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, ధని రెడ్డి రామచంద్రారెడ్డి,నక్కల దీన్నే రమణారెడ్డి, రైతు నాయకుడు సుధాకర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇరువురి అనాథ మృతదేహాలకు అంతిమ సంస్కరణలు

### మేఐహెల్ప్యూ ఫౌండేషన్



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త : స్థానిక పెద్దగుంత దగ్గర సంజీవ్నగర్ కు చెందిన కొమ్మా చెంద్రయుడు (68) అనే వృద్ధుడు, వెంకటసుబ్బయ్య అనే మరొక అనాథ వృద్ధుడు అనారోగ్యంతో మరణించగా అంత్యక్రియలు చేయడానికి ఎవరు రాకపోవడంతో 7వ వార్డు కౌన్సిలర్ ప్రకాశ్ ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, శ్రీకాంత్,సుబహన్, డి.శ్రీరామ్, సాయి, అహమద్ హుస్సేన్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే తమను సంప్రదించలన్నారు.

## అయోధ్య అక్షింతలు వితరణ

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 22 ప్రభాత వార్త:

ఈనెల 16వ తేదీన అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామచంద్రుల వారి అక్షింతలు దేశం మొత్తం 60 లక్షల గ్రామాల్లో కొన్ని కోట్ల హిందువులకు చేరవేసే కార్యక్రమంలో భాగముగా ప్రొద్దుటూరు జిల్లాలోని హిందూ బంధువులందరికీ చేర్చేందుకు జరుగుతున్న ఏర్పాట్లలో భాగంగా దాదాపు రెండులక్షల మందికి ప్రొద్దుటూరు జిల్లాలో పంపిణీకి శ్రీకారం చుట్టారు. స్థానిక నామా ఎరుకలయ్య ఆశ్రమంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో బుధవారం దాదాపు 100 మంది విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.జనవరి 22వ తేదీన ప్రతిష్ట జరిగే నాటికి ప్రజలందరికీ అక్షింతలు చేరవేసేందుకు ఏర్పాటు చేశారు. దాదాపు 125 బస్తాల అక్షింతలు వితరణకు ప్రొద్దుటూరు చుట్టుపక్కల గ్రామాలకు విశ్వహిందూ పరిషత్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు వ్యాసరాజు, ప్రొద్దుటూరు కడప జిల్లాల విభాగ్ కార్యదర్శి మారేళ్ళ మల్లికార్జున రావు, ప్రొద్దుటూరు జిల్లా అధ్యక్షులు చీతిరాల నాగార్జున, డాక్టర్ లక్ష్మీ నరసయ్య, డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి, విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు మార్కండేయ, నగర అధ్యక్షులు బద్వేలు నాగముణి రెడ్డి, కాల్వ చలపతి, సుంకు గంగిశెట్టి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట చేరిన ఆయెద్యా రామయ్య ఆంక్షితలు



ఒంటిమిట్ట నవంబర్22ప్రభాతవార్త: ఆయెద్యా రామయ్య ఆంక్షతలు బుధవారం రెండోవ ఆయెద్యాగా పేరుగాంచిన ఒంటిమ్టిటకు చేరాయ. ఆర్ఎస్ఎస్ నేత వేణుగోపాల్‌రాజు ఆద్వర్యంలో ఆయెద్యానుంచి వచ్చిన ఆక్షింతలనుమండలంలోని వాసవీ కన్య కాపరమేశ్వరీఆలయం లోవుం చారు. ఈ కార్య క్రమంలో మండల బిజెపి ఆద్యక్షుడు బాలరాజుశివరాజు, సిగెబాస్కర్‌రెడ్డి, ఆర్య వైశ్య సంఘం ఆద్యక్షులు సోమిశెట్టి మనోహర్‌బాబు,పత్తిసుబ్బరాయుడు,గజ్జలశ్రీను,లక్ష్మిరెడ్డి,ప్రతాపరెడ్డి, తదితరులుపాల్గోన్నారు.

## ప్రభుత్వాసుపత్రిని ఓ మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్తః స్తానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వాసుపత్రిని ఓమోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుదామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే అధ్యక్షతన స్థానిక ప్రభుత్వాసుపత్రి నూతన భవనంలో ఆసుపత్రి అభివద్ది కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీలేరు ప్రభుత్వాసుపత్రి 50 పడకల స్థాయి నుంచి వంద పడకల ఆసుపత్రి స్థాయికి విస్తరిస్తుండడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈఆసుపత్రి విస్తరణలో చాలామంది కషి పట్టుదల ఉన్నాయని గుర్తుచేశారు.జిల్లాలో పీలేరు ప్రభుత్వాసుపత్రికి చాలా మంచి పేరు , గుర్తింపు ఉన్నాయని, అవి చెరగకుండా అలాగే కొనసాగిస్తూ రోగుల సంఖ్య పెరిగేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది తగిన రీతిలో వారికి సేవలు అందించాలని కోరారు. పీలేరు పట్టణానికి రెండు జాతీయ రహదారులు ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయని దీంతో ఆసుపత్రికి అత్యవసర వైద్యం కోసం వచ్చే క్షతగాత్రుల సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకోసం పీలేరు ఆసుపత్రి అత్యవసర వైద్య విభాగంలో ట్రామాకేర్ సెంటర్ అవసరం ఉందని ఈవిషయాన్ని రాష్ట్ర సీఎం దష్టికి తీసుకెళ్లి మంజూరుకు కషిచేస్తామన్నారు. ఇక్కడ డయాలసిస్ సెంటర్ కూడా అవసరం ఉందని చెప్పారు. ఆసుపత్రి అభివద్ధికి దాతల సహకారాన్ని కూడా కోరుదామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి, జడ్పీటీసీ ఏటి.రత్నశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ హబీబ్‌బాషా, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎస్ఎండీ షఫీ , వైస్ఎంపీపీ వెంకటాచలపతి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి హుమయూన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహితానంద్, రాష్ట్ర గిడ్డంగులసంస్థ డైరెక్టర్ నాగరాజమ్మ, డాక్టర్ రామమోహన్‌రెడ్డి, కంభం నరసింహారెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, తదితర వైద్యులు, వైద్య సిబ్బంది , వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నదే స్విమ్స్ లక్ష్యం ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :
ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతోనే స్విమ్స్ పింక్‌బస్ వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం పట్టణ సమీపంలోని నక్కలదిన్నె సత్సంగ్ ఫౌండేషన్ వారి స్వాస్థ్య ఆసుపత్రి నందు పింక్‌బస్ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్స్ మహిళలకు అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు. స్క్రీనింగ్‌లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని వైద్యసలహాలు పొంది మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల కోసం క్యాన్సర్ స్ర్కీన్ పరీక్షలు నిర్వహిస్తున్న స్విమ్స్ డైరెక్టర్, స్విమ్స్ సేవలను, వైస్ చాన్సిలర్ డాక్టర్ ఆర్‌వి.రవికుమార్‌ను ఆయన అభినందించారు. అనంతరం సత్సంగ్ ఫౌండేషన్ సేవాసంస్థ వ్యవస్థాపకులు శ్రీఎం మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం క్యాంపు నిర్వాహణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యాధి నిర్ధారణ మొదటి దశలో గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చునన్నారు. రీజనల్ ఛైర్‌పర్సన్ లయన్స్‌క్లబ్ ఇంటర్‌నేషనల్ పి.రాజశేఖర్‌రెడ్డి విన్నపం మేరకు ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ, న్యూరోసర్జరి ప్రియంవద, స్వాస్థ్య ఆసుపత్రి డాక్టర్ ఈశ్వర్‌రెడ్డి, డాక్టర్ రమ్య, దివ్య వివిద రకాల వైద్యులు పాల్గొన్నారు.

## రేషన్ సరఫరా వాహనాలపై ప్రధాని బొమ్మ వేయాలి

**కడప జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేవైఎం నేత బొమ్మన విజయ్**



కడప కార్పొరేషన్, నవంబరు 22, ప్రభాతవార్త: దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో రేషన్ వాహనాలపై వేయాలని భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు విజయ్ విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ బొమ్మను రేషన్ సరఫరా చేసే వాహనాలపై డిసెంబరు 2వ తేదీ ప్రధాని మోదీ ఫొటో వేయాలని లేనిపక్షంలో మేమే వేయడం జరుగుతుందని హెచ్చరించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి 18.49 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు అందించిన ధ్రువీకరణ పత్రాలు జత చేయడం జరిగిందని తెలిపారు. ఏపీలో రేషన్ ద్వారా ఇచ్చే ఆహార ధాన్యాలకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల కోట్లు వెచ్చిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1.5 కోట్ల రేషన్ కార్డులలో 60% పైగా అంటే 89,24,640 కార్డులకు ఎన్ఎఫ్ఎస్ఏ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్-2023) పథకం ద్వారా ఆహార ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్నాయని పేర్కొన్నారు. మోదీ ప్రజల కోసం ఇంత చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆయన ఫొటో కూడా ముద్రించకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు బీవీ సురేంద్ర, ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌నాయుడు, ఓబులయ్య, ఆర్‌టీఐ సెల్ కన్వీనర్ మహేష్, జిల్లా ట్రెజరర్ శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి ఈశ్వర్, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# ఆధునిక వసతులతో ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయం

**- రూ.2.50కోట్లతో ఆర్టీసీ బస్టాండు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్**



రాయచోటి, నవంబరు 22, ప్రభాతవార్త: ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయమని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రూ.2.50 కోట్ల నిధులతో నిర్మాణాలు పూర్తయిన రాయచోటిలో ఆర్టీసీ బస్టాండు ప్రారంభోత్సవంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, జడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, కర్ణపు విశ్వనాథరెడ్డి, సీనియర్ నాయకులు జమాల్‌ఖాన్, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లాఖాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్ ఖాన్, స్థానిక కౌన్సిలర్లు కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, జడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, మండల బీసీ నాయకుడు వల్లపు రమేష్, మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు మిట్టపల్లె యధుభూషణ్‌రెడ్డిలు పాల్గొన్నారు. డిపో మేనేజర్ ఛాంబర్ కార్యాలయంలో జిల్లా ప్రాంతీయ రవాణాధికారి కార్యాలయం, పార్శిల్ సర్వీసు, రిజర్వేషన్ కౌంటరులను పూజలు నిర్వహించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే, ఆర్టీసీ ఛైర్మన్‌లు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం అత్యాధునిక సౌకర్యాలతో బస్టాండు నిర్మించడం జరిగిందని ప్రయానికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శరవణం బిగ్ బజార్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

కడప వైద్యవిభాగం, నవంబరు 22, ప్రభాతవార్త: ఇంటికి సంబంధించిన అన్ని రకాల వస్తువులు నిత్యావసర సరుకులు వాటితో పాటు హోం నీడ్స్ మన్నిక ఉన్న క్వాలిటీతో శరవణం బిగ్ బజార్ నందు లభించునని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా అన్నారు. బుధవారం కడప నగరంలోని నాగరాజుపేటలో గల సన్‌రైజ్ ఆసుపత్రి ఎదురుగా శరవణం బిగ్ బజార్ షోరూంను ఆయన ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. బిగ్ బజారును కాలహస్తిలో మొట్టమొదట ప్రారంభించడం జరిగిందని ప్రస్తుతం కడపలో 10 బిగ్ బజార్ షోరూం ప్రారంభించడం జరిగిందని నాణ్యమైన వస్తువులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. 600 మందికి పైగా ఉపాధి కల్పిస్తూ మంచి జీతాలు ఇస్తున్నామని మనీ మేనేజింగ్ డైరెక్టర్ హమ్మద్ అన్నారు. మా బిగ్ బజార్ షోరూం సందర్శించి చిన్న పిల్లల నుంచి అందరికీ అన్ని రకాల నాణ్యతతో కూడిన వస్తువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్, హసన్, మిత్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడప డీఎస్పీని కలిసిన గంగయ్య, గురుస్వామిలు



కడప కార్పొరేషన్, నవంబరు 22, ప్రభాతవార్త: తమ సమస్యలు పరిష్కరించాలని కడప డీఎస్పీ షరీఫ్‌ను కడప జిల్లా నాయీ బ్రాహ్మణ వాయిద్య కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగువగడ్డ రంగయ్య, నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెత్తూరు గురుస్వామిలు కోరారు. బుధవారం ఈ మేరకు కడప డీఎస్పీని కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్లిళ్లు, శుభకార్యాలకు వాయిద్య కళాకారులు వాయించేటప్పుడు అలాగే రాత్రిపూట వచ్చేటప్పుడు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యలు లేకుండా చూసుకుంటామని కింది స్థాయి పోలీసు సిబ్బందితో మాట్లాడి చర్చించడం జరుగుతుందన్నారు. సానుకూలంగా స్పందించిన డీఎస్పీకి పోలీసు అధికారులకు నాయీ బ్రాహ్మణ వాయిద్య కళాకారులు తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




లక్కిరెడ్డిపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త: డిసెంబరు 10వ తేదీన విజయవాడలో జరగబోవు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ మహాసభను విజయవంతం చేయాలని ఔట్‌సోర్సింగ్ అన్నమయ్య జిల్లా ఛైర్మన్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో ఏపీ మోడల్ స్కూల్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి కలిసి రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తక్షణమే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బందిని రెగ్యులర్ చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రామ్మూర్తి నాయక్, జనరల్ సెక్రటరీ నాగరాజు, ట్రెజరీ నాగరాజు, జాయింట్ సెక్రటరీ పద్మనాభం వెంకటరమణ, ఉమామహేశ్వరి, హుసేన్‌సాబ్, పీరయ్య, వసంతకుమారి, పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఇంటింటిలో భగవద్గీత పారాయణం

బద్వేల్ అర్బన్ నవంబర్ 21 ప్రభాతవార్త : ఇంటింటికి భగవద్గీత ఇంటింటికి రామకృష్ణ సందేశము అనే కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి ఒక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.మన సనాతన ధర్మము ధర్మము యొక్క విలువను తెలుసుకునే తెలియజేయాలని ఉద్దేశ్యంతో ఒక 15 రోజులపాటు ఒక కార్యక్రమాన్ని నిర్వహించడానికి రామకృష్ణ సేవా సమితి పూనుకునింది, దీనిలో సాక్షాత్త భగవంతుడు నిర్దేశించిన బోధించిన భగవద్గీత ను పారాయణం చేస్తూ వాటిని కథలు రూపంలో వివరిస్తూ వాటి మన దైనందిక జీవితానికి అలవర్చుకునే విధంగా ఒక ప్రయత్నం చేయడానికి రామకృష్ణ సేవా సమితి పూనుకున్నది అందులో భాగంగా ఒక్కొక్క వీధిలో ఒక కాలనీలో ఒకచోట అందర్నీ అక్కడ భవద్గీత పారాయణం మరియు దాని యొక్క అర్థ వివరణలు తెలియజేస్తూ వాటిని అలవర్చుకొని ఉత్తమమైన జీవితాన్ని గడపడానికి ఎవరు అంతకు వారు ప్రయత్నం చేయాలని ఉద్దేశంతో రామకృష్ణ సేవా సమితి అలాగే డిసెంబరు మూడో తేదీ నుంచి 9వ తేదీ వరకు రెండవ గీతాజ్ఞాన యజ్ఞాన్ని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు నిర్వహించదల్చాం, కావున ఇక్కడ తెలుసుకున్న విషయాన్ని మరింత లోతుగా తెలుసుకునేందుకు మంచి వేదికగా ఉందని ప్రతి ఒక్కరు డిసెంబర్ 3 నుంచి 9వ తేదీ వరకు జరిగే సత్తా జ్ఞాన యజ్ఞంలో కూడా ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చినారు, రామకృష్ణ సేవా సమితి వారు పాల్గొన్న భక్తులందరికీ సిస్టర్ నివేదిత అనే ఒక గొప్ప మహిళ యొక్క జీవితగాత పుస్తకాన్ని కూడా పంచడం జరిగినది, మంగళవారం రాత్రి నెల్లూరు రోడ్ లో సరస్వతి స్కూల్ కలిగిన వీధిలో నివాసం ఉండే గౌరీ సాయి బార్ అండ్ రెస్టారెంట్ యజమాని యర్రం రెడ్డి గారి ఇంటి యందు భగవద్గీత పారాయణం గురించి సుబ్బారెడ్డి, శశిధర్ కుమార్ అంకయ్య తో పాటు పలువురు వివరించారు నేడు హెచ్పి పెట్రోల్ బంక్ వీధిలో కొండారెడ్డి ఇంటి వద్ద కూడా ఈ సత్సంగం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు కూడా ఈ భగవద్గీత పారాయణం లో పాల్గొనాలని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ చెన్నంపల్లె పాఠశాల హెచ్ఎం చక్రపాణి కొండారెడ్డి కొలిశెట్టి నాగరాజా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు అంకయ్య, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, కొండారెడ్డి, రాఘవరెడ్డి, శ్రీనివాస ట్రేడర్స్ పార్ట్నర్ సుంకు రామకృష్ణ, పద్మావతి మెడికల్ స్టోర్ దర్శి సుబ్బరాజా, ఉపాధ్యాయుడు చిన్ని వెంకటేశ్వర్లు, వల్లంకొండు ధనలక్ష్మి పబ్బతి వసంత లక్ష్మి, కొండపల్లి సుగుణ, రజిని తో పాటు రామకృష్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే ఆదర్శం సీఎం జగన్ - ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త: అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచారని జగనన్నను మరో మారు ఏపీకి సీఎంను చేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని 2024లో గెలిపించుకునేందుకు మనందరం కృషి చేయాలని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం అనంతపురం గ్రామంలో నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉప మండలాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, కళ్యాణి, ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా సీఎం నాలుగున్నర సంవత్సర కాలంలో పేద ప్రజలకు ప్రవేశపెట్టిన పథకాల వల్లే ఆయన తిరిగి సీఎం అవుతారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో జరిగిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటకు చేరిన అయోధ్య రాముడు అక్షింతలు

**- అయోధ్య రాముడి అక్షింతలకు జన నీరాజనం**



బి.కొత్తకోట, నవంబరు 22, ప్రభాతవార్త: శ్రీరామ జన్మభూమి తతీర్థ క్షేత్రం అయోగ్య రాముడి అక్షింతలకు బుధవారం బి.కొత్తకోట చేరాయి. అయోధ్య రాముడు అక్షింతలకు మండలంలో జననీరాజనాలతో ఘన స్వాగతం లభించింది. బుధవారం అయోధ్య రామ జన్మభూమిలో నూతనంగా నిర్మించిన రామాలయంలో రాముల వారి విగ్రహ ప్రతిష్ట శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, అయోధ్య ఆధ్వర్యంలో రామ మందిరం నిర్మానం పూర్తి కాబోతున్న సందర్భంగా రాములు వారి చిత్రపటం రామ మందిరం నమూనా మరియు భగవాన్ శ్రీరామ్ లల్లా విరాజ్ మాన్‌ను వేదమంత్రాలతో పూజించిన పవిత్ర అక్షింతలు బి.కొత్తకోట చేరాయి. ఈ ఊరేగింపును భక్తులు విశేషంగా హాజరై పూజలు నిర్వహించారు. బి.కొత్తకోట మండల ప్రజలు, హిందూ బంధువులు, కుల సంఘాలు, రామభక్తులు, ఆలయ కమిటీలు, భజన బృందాలు, ధార్మిక సంస్థలు, ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ సభ్యులు హాజరై యాత్రను విజయవంతం చేశారు.

## బాల్య వివాహాలతో చెలగాటం వద్దు..



బి.కొత్తకోట, నవంబరు 22, ప్రభాతవార్త: బాల్య వివాహాలతో బాలికలు మానసికంగా, శారీరకంగా తీవ్ర ఇబ్బంది కరమని వారి జీవితాలతో చెలగాటం చేయరాదని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హిజాద్ ప్యారీ హెచ్చరించారు. బి.కొత్తకోటలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాల్య వివాహాలతో బాలికల చదువుకు దూరమై శారీరక, మానసిక క్షోభకు గురవుతారని వారి జీవితం అంధకారం అవుతుందని హెచ్చరించారు. కావునా బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరమని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎంఎస్‌కే సరిత, ఇన్‌ఛార్జి ఎస్‌వో రేవతి, సూపర్‌వైజర్ గౌరీదేవి, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

## మరోసారి దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు

**నిరుపేద అమ్మాయి ఎంబీబీఎస్ చదివుకు అయ్యే ఖర్చు తానే భరిస్తానని హామీ**



ప్రొద్దుటూరు నవంబర్ 22 ప్రభాతవార్త
పొద్దుటూరు పట్టణంలోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వాత్సల్య శ్రీ అనే అమ్మాయికి ఎంబిబిఎస్ చదివేందుకు అయ్యే ఖర్చు సుమారు 50 లక్షల రూపాయలు తానే భరిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఛాంబర్ లో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వాత్సల్య శ్రీ తండ్రి అకస్మాత్తుగా మరణించడంతో ఆమె కుటుంబం ఇబ్బందుల్లో పడిందన్నారు. కానీ ఆ అమ్మాయికి డాక్టర్ కావాలన్నా ఆశ ఆశయం ఉండడంతో ఇంటర్ మీడియట్ అనంతరం తనను కలిశారన్నారు వారి కుటుంబ పరిస్థితి తనకు వివరించగా రెండు లక్షల ఖర్చుతో నీట్ పరీక్ష రాసేందుకు శిక్షణ ఇప్పించామన్నారు. నీట్ పరీక్షలలో మంచి ర్యాంకు సాధించి ప్రపంచంలో ఎనిమిదో స్థానం పొందిన రష్యా ఏషియన్ మెడికల్ ఇన్స్టిట్యూట్ లో సీటు వచ్చిందని చదివేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తన దృష్టికి తెచ్చారన్నారు. కొంచెం ఆలోచించకుండా ఆరు సంవత్సరాల ఎంబీబీఎస్ కోర్సుకు అయ్యే ఖర్చు సుమారు 50 లక్షల రూపాయలు తానే భరిస్తానని హామీ ఇచ్చి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు తమకు కొత్త కాదని విద్యార్థులు చదువుకునేందుకు ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించామని తెలిపారు కానీ స్థానిక ప్రతిపక్ష నాయకులు ప్రజలకు సేవ చేయాల్సింది పోయి ప్రజా సేవ చేస్తున్న తనపై విమర్శలు చేస్తున్నారని చురకలంటించారు. సహృదయం ఉంటే గాని ప్రజలకు సేవ చేయమని తెలిపారు అలాంటి ఉదయం తమకు ఉందని ప్రతిపక్ష నాయకులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు.

**ఎమ్మెల్యే దాతృత్వంతో డాక్టర్ కల నెరవేరుతోంది - విద్యార్థిని వాత్సల్య శ్రీ**

స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దాతృత్వంతో తన డాక్టర్ కల నెరవేరుతోందని అందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి విద్యార్థిని వాత్సల్య శ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తన తండ్రి మరణానంతరం తన డాక్టర్ కల నెరవేర్చుకోలేమన్న పరిస్థితులలో గతంలో ఎమ్మెల్యే రాజమౌళి శుభప్రసాదరెడ్డి ఎంతో మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటున్నారని ఆయనను కలవాలన్న సన్నిహితుల సూచనల మేరకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసామన్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రాచమందు ఎంబిబిఎస్ కోర్సు పొయ్యే ఖర్చు తానే భరిస్తానని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు.